సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలి

శ్రీరమణ థియేటర్ చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

● సీఎం దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

అంబర్‌పేట, ఆగస్టు 1 : బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు స్థానిక శ్రీరమణ చౌరస్తాలో గురువారం సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి, అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను అవమానపరచిన సీఎం భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సీహెచ్ చంద్రమోహన్, ఎర్ర భీష్మదేవ్, సీనియర్ నాయకులు బద్దుల శిరీషా ఓంప్రకాశ్‌యాదవ్, శ్రీరాములు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం తన వాఖ్యలను వెనక్కి తీసుకోవాలి..

చిక్కడపల్లి : బీఆర్ఎస్ శాసన సభ్యురాలు సిబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి పై సీఎం చేసిన వ్యాఖ్యలను నిరసనగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం కార్యక్రమాన్ని చేపట్టాలని పార్టీ పిలుపునిచ్చింది. గురువారం బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడానికి నాయకులు ప్రయత్నించడంతో పోలీసులు ముఠా జైసింహతో పాటు నాయకులను అరెస్టు చేసి ముషీరాబాద్ పీఎస్‌కు తరలించారు. ముఠా జయసింహా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకొని, అసెంబ్లీ సాక్షిగా బహిరంగ క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకు లు రాకేశ్‌కుమార్, వల్లాల శ్యామ్ యాదవ్, వై.శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా.. బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్ సీఎం రేవంత్‌రెడ్డి తీరుపై మండిపడ్డారు. బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణ మండపం చౌరస్తావ వద్ద సీఎం దిష్టిబొమ్మను దహనంచేశారు.

మాజీ మంత్రి సబితారెడ్డికి సీఎం క్షమాపణ చెప్పాలి

బీఆర్ఎస్‌వీ నాయకులను అరెస్టుచేస్తున్న పోలీసులు

సుల్తాన్‌బజార్ : మాజీ మంత్రి సబితారెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. గురువారం నిజాం కళాశాల వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపిన బీఆర్ఎస్‌వీ నాయకులు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కారులను పోలీసులు అరెస్టు చేసి చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్

మహిళా సమాజానికి సీఎం క్షమాపణ చెప్పాలి

మెహిదీపట్నం, ఆగస్టు 1 : అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీనియర్ శాసన సభ్యురాలు, మాజీ మంత్రి సబితారెడ్డిని అవమానిస్తూ వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం దారుణమని, దీని కోసం సీఎం రేవంత్‌రెడ్డి మహిళా సమాజానికి వెంటనే క్షమాపణ చెప్పాలని నాంపల్లి బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు.

అసెంబ్లీలోనే క్షమాపణ చెప్పాలి

వి.దానకర్ణాచారి

కాచిగూడ,ఆగస్టు 1: తెలంగాణ సమాజం చూస్తుండగానే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి మహిళా శాసన సభ్యులైన సబితారెడిపై గురువారం అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించారని తెలంగాణ బీడీఎల్ ఎంప్లాయీస్ యూ నియన్ అధ్యక్షుడు వి.దానకర్ణాచారి అన్నారు. సీఎం తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో ఎమ్మార్పీఎస్ సంబురాలు

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు వెలువరించడంతో కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం సంబురాలు నిర్వహించారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని అనందం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు వి.ఎస్.రాజు, ఏర్పుల విష్ణు, సానెం ప్రకాశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం, ఆగస్టు 1

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, ఆగస్టు1 : గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే కాంప్ కార్యాలయంలో గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ముఠా గోపాల్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దరఖాస్తులు చేసుకున్న అర్హులందరికీ సీఎంఆర్ఎఫ్ అందించడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం కూడా దరఖాస్తు చేసుకున్నా వారందరికీ సీఎంఆర్ఎఫ్‌ను ఇవ్వాలని కోరారు. కవాడిగూడ డివిజన్‌కు చెందిన 19 మంది లబ్ధిదారులకు రూ. 6,70,500, అడిక్‌మెట్ డివిజన్‌కు చెందిన 14 మంది లబ్ధిదారులకు రూ. 4,91,000 అందించారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ, అడిక్‌మెట్ డివిజన్ల అధ్యక్షులు వల్లాల శ్యామ్‌యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శులు కడప సరేందర్, సాయి కృష్ణ, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, నాయకులు నేత శ్రీనివాస్, కదీర్, జంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్ ఆవిష్కరణ

జాబ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నేపథ్యంలో పీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్‌తో కలిసి విద్యార్థి నాయకులకు మిఠాయి తినిపిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

అబిడ్స్, ఆగస్టు1 : నిరుద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసిందని పీసీసీ అధికార ప్రతినిధి గౌరీసతీశ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదలను పురస్కరించుకొని ఆయన విద్యార్థి నాయకులు చరణ్ కౌశిక్ యాదవ్, లోకేష్ యాదవ్‌లతో కలిసి బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ విద్యార్థి నాయకులను సన్మానించి అభినందించారు. గౌరీసతీశ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు.

సిటీ బస్సులు పెంచాలని సంతకాల సేకరణ

సంతకాల సేకరణ చేస్తున్న సీపీఎం నాయకులు

అంబర్‌పేట, ఆగస్టు 1 : నగరంలో సిటీ బస్సులను పెంచాలని డిమాండ్ చేస్తూ సీపీఎం అంబర్‌పేట నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో నాయకులు బర్కత్‌పుర, కోరంటి బస్తాపుల్లో గురువారం సంతకాల సేకరణ చేపట్టారు. సీపీఎం నగర కార్యవర్గ సభ్యుడు ఎం. మహేందర్ మాట్లాడుతూ.. గ్రేటర్‌లో అరకొర బస్సులు నడుపుతూ ప్రజలు, కాలేజీలకు, స్కూళ్లకు వెళ్లే విద్యార్థులను అవస్థలకు గురిచేస్తున్నారన్నారు. బస్సుల సంఖ్యను పెంచకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అంబర్‌పేటజోన్ కమిటీ సభ్యులు జి.రాములు, బి.సుబ్బారావు, షబానా, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సన్మానం..

వాటర్ బోర్డు అధికారి మససూదద్‌హైమదద్ ఉద్యోగ విరమణ చేసిన ఆయనను ఘనంగా సన్మానించిన అధికారులు జల మండలి డడ్డిరక్టర్‌రర్‌పర్సనల్ ప్రవీణ్ కుమార్, ససీజ జీఎం ఎంఏ. ఖదీర్‌తో పాటు యూనియన్ నాయకులు మహ్మద్ షకీల్, జి. లక్ష్మీనారాయణ తదితరులు. – అబిడ్స్, ఆగస్టు 1

అంకిత భావంతో పని చేసినప్పుడే గుర్తింపు

అంకిత భావంతో పని చేసినప్పుడే మంచి గుర్తింపు వస్తుందని కాచిగూడ ఇన్‌స్పెక్టర్ కె.చంద్రకుమార్ అన్నారు. కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన 1984 బ్యాచ్‌కు చెందిన షేక్ ఇలియాస్ ఉద్యోగ విరమణ పొందారు. సీఐ ఆధ్వర్యంలో బీడ్కోలు సభ నిర్వహించి, ఏఎస్సై దంపతులను ఘనంగా సన్మానించారు. డ్మిన్ ఎస్సై డి.సుభాష్, ఎస్సై నరేశ్ సిబ్బంది ఉన్నారు. – కాచిగూడ,ఆగస్టు 1

గోల్కొండలో ఘనంగా 8 వ బోనం

ఎల్లమ్మకు బోనం తీసుకువెళ్తున్న భక్తులు

మెహిదీపట్నం. ఆగస్టు 1 : గోల్కొండ మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో గురువారం 8వ బోనం సమర్పించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లమ్మను పుష్పాలతో అలంకరించారు. గురువారం ఉదయం అభిషేకం నిర్వహించి అర్చన చేశారు. ఈ పూజలను ఆలయ ఈవో శ్రీనివాస్ రాజు, బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కాంత అరవింద్‌మహేశ్ కుమార్ ఆధ్వర్యంలో పూజారి సర్వేశ్‌చారి నిర్వహించారు. మైత్రి, పీస్ కమిటీ చైర్మన్ సిరుగుమల్లె రాజువస్తాద్ నేతృత్వంలో సభ్యులు ప్రజలకు సేవలు అందించారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన

నూతన క్రిమినల్ చట్టాలు, డ్రగ్స్‌ను ఎలా నిరోధించాలో వాటిని పోలీసులు పట్టుకున్నప్పుడు ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయి అనే అంశాలపై ఎక్సైజ్ సీఐ డాక్టర్ ఎంపీఆర్ చంద్రశేఖర్, మాసబ్ ట్యాంక్ ఎస్ఐ జి. శేఖర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం మాసబ్ ట్యాంక్‌లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ –1,2ల ఆధ్వర్యంలో విద్యార్థులకు నూతన క్రిమినల్ చట్టాలు అండ్ డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్ బారిన యువత పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్‌నాయక్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ నవనీత, ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. అరవింద్, యూనిట్ –2 ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్,ఆగస్టు 1

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ, ఆగస్టు 1: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం.. బుధవారం అర్ధరాత్రి శివరాంపల్లి–బుద్వేల్ రైల్వేస్టేషన్ల మధ్య గుర్తుతెలియని వ్యక్తి(50) పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై గోధుమ రంగు చొక్క, తెలుపు రంగు ప్యాంట్ ధరించి. ఎత్తు 5.7 ఉన్నట్లు తెలిపారు వివరాలకు 9948695948లో సంప్రదించాలని కోరారు.

వృద్ధుడి హత్య కేసు ఛేదించిన పోలీసులు

సుల్తాన్‌బజార్, ఆగస్టు 1: ఫీల్‌ఖానలో ఇటీవల అనుమానాస్పదంగా హత్య చేయబడ్డ వృద్ధుడి కేసును ఛేదించిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ గురువారం తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 28న ఫీల్‌ఖానాలోని తన దుకానంలో అనుమానాస్పదంగా మహ్మద్ అబ్దుల్ హఖీం(72)హత్య చేయబడి ఉన్నాడు. మృతుడి కుమారుడు అబ్దుల్ అజీజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి వృద్ధుడిని హత్య చేసిన వ్యక్తిని గుర్తించారు. కాగా నిందితుడు శాస్త్రిపురం ప్రాంతానికి చెందిన ఇక్బాల్ తన భార్య తనకు విడాకులు ఇవ్వడానికి ప్రధాన కారకుడైన వృద్ధుడిపై పగ పెంచుకున్నాడు. ఇటీవల తన సొంత కూతురిని వేధించిన కేసులో జైలుకు వెళ్లి విడుదల అయిన అనంతరం తన భార్య తనకు విడాకులు ఇవ్వడంలో అబ్దుల్ హఖీం పాత్ర కీలకమని నమ్మాడు. దీంతో హఖీంపై పగ పెంచుకున్న ఇక్బాల్ ఈ నెల 28ఏన ఫీల్‌ఖానాలో ఒంటరిగా ఉన్న హఖీంపై దాడి చేసి హత్య చేశాడు. సెంట్రల్ జోన్ డీసీపీ ఆక్షన్క్ష్ యాదవ్, అదనపు డీసీపీ బి. ఆనంద్, అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్ పర్యవేక్షణలో నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

భార్యను కత్తితో పొడిచి భర్త పరార్

ఉస్మానియాలో చికిత్స పొందుతున్న బాధితురాలు

సుల్తాన్‌బజార్, ఆగస్టు 1 : కొంత కాలంగా భార్యా, భర్తల మధ్య కొనసాగుతున్న గొడవతో భార్యను కత్తితో పొడిచి భర్త పరారైన ఘటన నాంపల్లి పరిధిలో గురువారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు తెలిపిన ప్రకారం.. హబీబ్‌నగర్‌కు చెందిన షేక్ అన్వర్(40), రూబీనా బేగం(32) భార్యా భర్తలు. కొంత కాలంగా ఇద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తగా మూడు నెలలుగా రూబీనా బేగం భర్తకు దూరంగా ఉంటుంది. గురువారం నాంపల్లి నిలోఫర్ హాస్పిటల్ సమీప ప్రాంతంలో ఇళ్లలో పని చేసి బయటికి వచ్చిన రూబీనా బేగంపై భర్త అన్వర్ కత్తితో దాడి చేసి పరారయ్యాడు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు రూబీనా బేగంను ఉస్మానియా దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి, నాటుసారా, బెల్లం పట్టివేత

అబిడ్స్, ఆగస్టు1: ధూల్‌పేట్‌లో ఎక్సైజ్ సిబ్బంది నిర్వహించిన దాడుల్లో గంజాయితో పాటు నాటు సారా, బెల్లం పట్టుబడింది. ఎస్‌టీఎఫ్ సూపరిండెంట్ ఎన్. అంజిరెడ్డి తెలిపిన ప్రకారం.. ధూల్‌పేట్‌లోని జుంగుర్ బస్తీ, మగ్రా, మూసీ ప్రాంతాల్లో ఎక్సైజ్ అధికారులు తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి, రితేష్ సింగ్, పప్పు సింగ్, విష్ణు సింగ్, నిర్మల్ సింగ్‌లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 1.654 కిలో గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. దాడులు నిర్వహించిన వారిలో ఎక్సైజ్ సీఐలు మధుబాబు, గోపాల్‌తో పాటు ఎస్.ఐలు సైదులు, శ్రీధర్, అజీం, ప్రకాశ్, మహేశ్, రాకేశ్, అశ్విన్ ఉన్నారు.

104 ఉద్యోగుల ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలి

డైరెక్టర్ ఆర్‌వీ కర్ణన్‌కు సమస్యలను విన్నవిస్తున్న తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

సుల్తాన్‌బజార్,ఆగస్టు 1 : 104 ఉద్యోగుల ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ఫసియొద్దీన్, ప్రధాన కార్యదర్శి కె. యాదానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం యూనియన్ ఆధ్వర్యంలో 104 ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఎన్‌హెచ్ పరిధిలోని కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఎంపీహెచ్ఏ(ఫిమేల్) సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కోఠిలోని ఎన్‌హెచ్ఎం మిషన్ డైరెక్టర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరారు. ఈ నిరసన కార్యక్రమం ముందుగానే పసిగట్టిన పోలీసులు ప్రధాన ద్వారం వద్దే నిలిపి వేసి ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లకు తరలించారు.ఇదిలా ఉండగా కొందరు ముందస్తుగానే ఎస్‌హెచ్ఎం కార్యాలయం వరకు చేరుకున్న నాయకులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్‌హెచ్ఎం మిషన్ డైరెక్టర్ ఆర్‌వీ కర్ణణ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఎ కవిత,రాష్ట్ర కార్యదర్శి వి విజయవర్ధన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం..

స్వామి

కాచిగూడ, ఆగస్టు 1: తండ్రి కొడుకు గొడవపడి తండ్రి అదృశ్యమయ్యాడు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపిన ప్రకారం.. నింబోలిఅడ్డా శ్రీకృష్ణహైస్కూల్ ప్రాంతానికి చెందిన గరుగుల స్వామి మేస్త్రీ. గత సంవత్సరం అక్టోబర్ 4వ తేదీన తండ్రి కొడుకు గొడవ పడ్డారు. దీంతో మనస్థాపం చెందిన తండ్రి అప్పటి నుంచి ఇంటికి రాకపోవడంతో కలత చెందిన భార్య శ్యామల గురువారం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇంట్లోంచి స్వామి వెళ్లే సమయంలో ఎరుపు రంగు చొక్క, కాకి రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.4 ఉన్నట్లు పోలీసులు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పేకాట రాయుళ్లపై కేసు

కాచిగూడ,ఆగస్టు 1: ఓ ఇంట్లో మూడు ముక్కలాట ఆడుతున్న పేకాట రాయుళ్లపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ వివరాల ప్రకారం.. కాచిగూడలో ఓ ఇంట్లో కొన్ని రోజులుగా పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు బుధవారం రాత్రి ఇంటిపై తనిఖీలు చేయగా..మూడు ముక్కలాట ఆడుతున్న నాంపల్లికి చెందిన ప్రేమ్‌కుమార్, బ్రిజ్ గోపాల్, హరిబోలికి చెందిన శ్యామ్‌సుందర్(64), అబిడ్స్‌కు చెందిన రమేశ్‌చంద్ జాజు(56), దోమలగూడకు చెందిన దీప్లే పేకాట అడుతుండగా వారి వద్ద నుంచి రూ.59,600, 5 ఫోన్లు, 52 పత్తాలను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు అడ్మిన్ ఎస్సై తెలిపారు. అసలు సూత్రదారి అగర్వాల్ పరారిలో ఉన్నట్లు తెలిపారు.

జలమండలి కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించండి

జలమండలి విభాగంలో కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ ఓబీసీ సెల్ సీనియర్ నాయకుడు పొల్కం శ్రీనివాస్ తెలంగాణ బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జలమండలి అధ్వర్యంలో చేపట్టిన మంచినీటి కాంట్రాక్ట్ పనులు చేసిన కాంట్రాక్టర్లకు కొన్ని ఏండ్లుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వెంటనే కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఎంపీ. మల్లు రవితో పాటు జలమండలి ఎండి. అశోక్ రెడ్డికి కూడా తెలపడం జరిగిందన్నారు. – అబిడ్స్, ఆగస్టు1

ఎస్సీ,ఎస్టీ వర్గీకరణపై సుప్రీం తీర్పు.. హర్షం

అనేక సంత్సరాలుగుగా పెండింగులో ఉన్న ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల తెలంగాణ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాల్ రాజ్‌గౌడ్ హర్షం వ్యక్తంచేశారు. గురువారం చిక్కడపల్లిలోని కమిటీ కార్యాలయంలో కమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్‌లతో కలిసి మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పుతో ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా రంగాలలో రిజ్వేషన్ ఫలాలు అందని కులాలకు సముచిత న్యాయం జరుగుతుందని అన్నారు. – చిక్కడపల్లి,ఆగస్టు 1

మాదిగల సుదీర్ఘ పోరాట ఫలితమే తీర్పు

మాదిగల సుదీర్ఘ పోరాట పలితంగా ఎస్సీ, ఎస్టీలలో వర్గీకరణ అవసరమని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఆధ్వర్యంలో 6:1 నిష్పత్తిలో తీర్పును వెలువరించడం చారిత్రాత్మకమని దళిత ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. దళిత నాయకుడు పేరిశేషు ఆధ్వర్యంలో కాచిగూడ లింగంపలల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఎర్ర భీష్మదేవ్, పాండురంగ, బబ్బి, మురారి, గోరకసింగ్, పి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. – కాచిగూడ,ఆగస్టు 1

కుల వివక్షను అరికట్టడానికి మున్షీ ప్రేమ్‌చంద్ జీ కృషి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాల, రీసెర్చ్ ఫౌండేషన్ ఆఫ్ డివోషనల్ లిటరరీ కల్చరల్ స్టడీస్, ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో గురువారం బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ అంబేద్కర్ కళాశాలలో సంఘ సంస్కర్త మున్షీ ప్రేమ్‌చంద్ జయంతి సందర్భంగా నేషినల్ సెమినార్‌ను నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రొఫెసర్లు ప్రదీప్‌కుమార్, దారేప్పిని హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియదర్శిని, కళాశాల డైరెక్టర్ రిషికాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ మట్ట శేఖర్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పాల్గొన్నారు. – చిక్కడపల్లి, ఆగస్టు1

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అధికారులకు గుర్తింపు

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అంకిత భావంతో కృషి చేస్తున్న అధికారులకు గుర్తింపు ఉంటుందని కార్మిఖ శాఖ కమిషనర్ కృష్ణఆదిత్య అన్నారు. గురువారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని కార్మిక శాఖ కార్యాలయంలో గురువారం రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్మిక కమిషనర్ చతుర్వేది ఉద్యోగ విరమణ సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్, రాష్ట్ర అదనపు కమిషనర్ డాక్టర్ ఇ. గంగాధర్, కనీస వేతననాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, రాష్ట్ర జాయింట్ కమిషనర్ చంద్ర శేఖర్ తదితరులతో కలిసి చతుర్వేదిని సన్మానించారు. రంగారెడ్డి జిల్లా సంయుక్త కమిషనర్ శ్యామ్ సుందర్‌రెడ్డి, నగర సంయుక్త కమిషనర్ సునీత, డిప్యూటీ లేబర్ కమిషనర్లు శ్యామ్‌సుందర్ జాజు, శ్రీనివాస్‌గౌడ్, ప్రమోద్‌రెడ్డి, నీలమ్మ, రాజేంద్రప్రసాద్, చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు. – చిక్కడపల్లి,ఆగ